అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
అనతి కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పాఠకుల హృదయాలలో చెరగని ముద్రవేసుకుంటున్న మీ మా 'అక్షర విజేత' సమగ్ర తెలుగు దిన పత్రిక యందు రెండు తెలుగు రాష్ట్రాలో జిల్లాల వారీగా ఎడిషన్లను ప్రారంభిస్తున్న దిన పత్రిక అక్షర విజేత కి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలో ఈ క్రింది జిల్లాల నుంచి జిల్లా బ్యూరో ఇంచార్జీలు, స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గ వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేఖర్లు కావలెను.
హైదరాబాద్, అదిలాబాద్, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామరెడ్డి, కరీంనగర్, కొమరంభీం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నాగర్ కర్నూల్, నారాయణ పేట్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, వనపర్తి, పెద్దపల్లి, వరంగల్ రూరల్ చిత్తూరు, కర్నూల్, విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం, నెల్లూరు, కడప, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, ప్రకాశం, అనంతపురం, విశాఖపట్నం
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి - 04 సంచిక - 204 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ సోమవారం 2 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 | వెల రూ. 6/-



# విజయవాడ ముంపు ప్రాంతాల్లో సీఎం పర్యటన

- ఏపీలో భారీ వర్షాలు
- విజయవాడ ప్రాంతంలో వరదలు
- 1998 తర్వాత మళ్లీ ఆ స్థాయిలో భారీ వర్షాలు కురిశాయన్న చంద్రబాబు
- వరద నీరు ఇంకా పెరిగే అవకాశం ఉందని వెల్లడి

**అక్షర విజేత, విజయవాడ**

ఏపీ సీఎం చంద్రబాబు విజయవాడ కలెక్టరేట్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. విజయవాడలో వరద పరిస్థితులను స్వయంగా పరిశీలించిన ఆయన బాధితుల పరిస్థితి పట్ల చలించిపోయారు. దీనిపై మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని రేపు కేంద్రాన్ని కోరతామని వెల్లడించారు. తద్వారా రాష్ట్రాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తామని చెప్పారు. 1998 తర్వాత మళ్లీ ఆ స్థాయిలో భారీ వర్షాలు కురిశాయని తెలిపారు. వరద నీరు ఇంకా పెరిగే అవకాశం ఉందని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన నష్ట నివారణ చర్యలు చేపట్టామని చంద్రబాబు వెల్లడించారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టుల నుంచి భారీగా నీరు వస్తోందని వివరించారు. మున్నేరు, బుడమేరు నుంచి కూడా భారీగా నీరు వస్తోందని చెప్పారు. బుడమేరు నుంచి కొల్లేరుకు వెళ్లాల్సిన నీళ్లు విజయవాడకు

2లో

## తెలంగాణ - ఏపీ మధ్య
# నిలిచిన రాకపోకలు..

- అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద నిలిచిన వాహనాలు



**అక్షర విజేత, విజయవాడ**

తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. ఈ క్రమంలో వాగులు వంకలు పొంగుతున్నాయి. ఈ క్రమంలో పలుచోట్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నది. తెలంగాణ ఏపీ మధ్య నిలిచిన వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. తెలంగాణ %-ఏపీ సరిహద్దు రామాపురం వద్ద చిమిర్యాల వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. కోదాడ నుంచి వరదనీరు దిగువకు ప్రవహిస్తుంది. నల్లబండగూడెం వద్ద జాతీయ రహదారిపైకి నీరు చేరడంతో అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఇక ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం ఐతవరం గ్రామం వద్ద జాతీయ రహదారిపై మున్నేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. హైవేపై మోకాళ్ల లోతు వరద ఉండడంతో వాహనాల రాకపోకలను నిలిపివేశారు.విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాలు రాకుండా పోలీస్ రెవెన్యూ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ వైపు చిలకల్లు టోల్ ప్లాజా వద్ద, విజయవాడ వైపు కీసర టోల్ ప్లాజా వద్ద వాహనాలను నిలిపివేశారు. దీంతో హైవే పూర్తిగా స్తంభించిపోయింది. వరద ఉధృతి తగ్గే వరకు వాహనాలను హైవేపైకి అనుమతించబోమని నందిగామ ఆర్డీవో తెలిపారు. ఇక నల్లబండగూడెం వద్ద పాలేరు వాగులో ఆర్టీసీ బస్సు చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. బస్సులోని 30 మంది ప్రయాణికులు సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. రహదారులపైకి నీరు చేరుకోవడంతో విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే ఆర్టీసీ బస్సులను అధికారులు నిలిపివేశారు.

## శ్రీవారిని దర్శించుకున్న ప్రతీ భక్తుడికి తగినన్ని లడ్డూలు ఇస్తాం

-టీటీడీ ఈవో శ్యామలరావు



**తిరుమల అక్షర విజేత,** తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రతి భక్తుడికి తగినన్ని లడ్డూలు అందిస్తామని

2లో

## ఏపీలో మరో 24 గంటల పాటు భారీ వర్షాలు

- గుంటూరు, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం జిల్లాలకు రెడ్ అలర్ట్
- బాపట్ల, కృష్ణా, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్




## బాత్రూంలలో
# సీక్రెట్ కెమెరాలు

- ఉన్నాయన్నది బ్లూ మీడియా సృష్టి: మంత్రి నారా లోకేశ్
- గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీలో హిడెన్ కెమెరాలు అంటూ ఇటీవల కలకలం




## విజయవాడలో రికార్డు స్థాయి వర్షపాతం..



**అక్షర విజేత, విజయవాడ**

ఏపీలో రెండు రోజులుగా కురుస్తున్న కుండ పోత వర్షాలకు విజయవాడ నగరం తడిసిముద్దయింది. శనివారం రాత్రి నుంచి రికార్డు స్థాయి వర్షపాతం

2లో

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state .
Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 , vijethatelugudaily@gmail.com

## విజయవాడ ముంపు

# ప్రాంతాల్లో సీఎం పర్యటన

వచ్చాయని వెల్లడించారు. బుడమేరు నిర్వహణను వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాటు పట్టించుకోకపోవడమే దీనికి కారణం అని చంద్రబాబు మండిపడ్డారు. వరద బాధితులు సుమారు 2.76 లక్షల మంది ఉన్నారని స్పష్టం చేశారు. ఇవాళ సింగ్ నగర్ లో వరద బాధితుల కష్టాలను స్వయంగా చూశానని తెలిపారు. వరద బాధితులకు ఆహారం, తాగునీరు, పాలు అందించాలని ఆదేశించానని పేర్కొన్నారు.

రాష్ట్రానికి రేపు 10 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, 40 పవర్ బోట్లు, 6 హెలికాప్టర్లు వస్తున్నాయని వెల్లడించారు. సహాయ చర్యల కోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని మొత్తం మోహరించామని అన్నారు. సహాయ చర్యలను రాత్రిపూట కూడా పర్యవేక్షిస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు. కాగా, సమాచారం కోసం కమాండ్ కంట్రోల్ నెంబర్లు 112, 107 అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు.

# బాత్రూంలలో సీక్రెట్ కెమెరాలు

### - ఉన్నాయన్నది బ్లూ మీడియా

### సృష్టి: మంత్రి నారా లోకేశ్

### - గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీలో

### హిడెన్ కెమెరాలు అంటూ ఇటీవల కలకలం

**అక్షర విజేత, విజయవాడ**

ఎలాంటి ఆధారాలు లభించలేదన్న నారా లోకేశ్ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ నాటకం అంటూ విమర్శలుఇటీవల కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులోని ఓ ఇంజినీరింగ్ కాలేజీలో అమ్మాయిల వాష్ రూంలో హిడెన్ కెమెరాలు ఉన్నాయంటూ తీవ్ర కలకలం రేగింది. దీనిపై స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక పోలీసు బృందాన్ని పంపించి, హాస్టల్ లో అణువణువు తనిఖీలు చేపట్టి, అక్కడేమీ లేదని తేల్చింది. ఇదే అంశంపై ఇవాళ మంత్రి నారా లోకేశ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీ బాత్రూంలలో సీక్రెట్ కెమెరాలు ఉన్నాయన్నది బ్లూ మీడియా సృష్టి మాత్రమేనని విమర్శించారు. అక్కడ హిడెన్ కెమెరాలు ఉన్నట్టు ఎలాంటి ఆధారాలు లభించలేదని స్పష్టం చేశారు. సినీ నటిపై వైసీపీ నేతల వేధింపుల కేసు, మద్యం స్కాం, భూ అక్రమాలు బయటపడడం వంటి అంశాల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే హిడెన్ కెమెరాల నాటకానికి తెరలేపారని మంత్రి నారా లోకేశ్ ఆరోపించారు. జగన్ మాదిరిగా తాను తల్లిని, చెల్లిని రోడ్డు మీదకి గెంటేసే రకం కాదని... విద్యార్థినులను తోబుట్టువులుగా భావిస్తానని, వారిని కంటికి రెప్పలా కాపాడతానని స్పష్టం చేశారు.

## ఏపీలో మరో 24 గంటల

# పాటు భారీ వర్షాలు

**గుంటూరు,అక్షర విజేత,**

కుండపోత వర్షాలతో ఏపీ అతలాకుతలం అయింది. మరో 24 గంటల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. నాలుగు జిల్లాలకు రెడ్ అలర్ట్, మూడు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. గుంటూరు, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. బాపట్ల, కృష్ణా, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. తీరం వెంబడి 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. మరోవైపు, విజయవాడలోని సింగ్ నగర్ లో పరిస్థితి దారుణంగా ఉంది. వరద దాటే ప్రయత్నం చేసిన ఓ మహిళ... నీటిని దాటుతూ గుండెపోటుతో మృతి చెందింది. మృతదేహాన్ని తరలించలేక స్థానికులు కారుపై పెట్టారు. ఈ విషాదకర ఘటన గంగానమ్మ గుడి ఎదురుగా మసీదు రోడ్డులో చోటుచేసుకుంది. మొత్తం జలమయం కావడంతో సింగ్ నగర్ లో జనజీవనం స్తంభించింది.

## విజయవాడలో

# రికార్డు స్థాయి వర్షపాతం..



నమోదైంది. 30 ఏండ్లలో ఎన్నడూ లేనంతగా ఒక్కరోజే 29 సెం.మీ. వర్షపాతం పడింది. భారీ వర్షాల కారణంగా రోడ్లన్నీ జలమయమైపోయాయి. సింగ్‌నగర్, పైపుల రోడ్డు, సుందరయ్య నగర్, కండ్రిగ, రాజీవ్‌నగర్ తదితర ప్రాంతాలన్నీ వరద నీటితో నిండిపోయాయి. ఆటో నగర్ నుంచి బెంజి సర్కిల్ వరకు, విజయవాడ శివారు కండ్రిగ దగ్గర రహదారిపై భారీగా వరద ప్రవహిస్తోంది. దీంతో విజయవాడ, నూజివీడు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. జలమయమయ్యాయి.భారీ వర్షాలకు ఇంద్రకీలాద్రి దగ్గర కొండచరియలు విరిగిపడుతున్నాయి. బండరాళ్లు పడుతుండటంతో ఎన్‌హెచ్16 రహదారిని మూసివేశారు. కృష్ణా జిల్లా ఘంటసాల మండలం లంకపల్లిలో బుడమేరు వాగు ఉప్పొంగింది. వంతెనపై నుంచి వరద నీరు ప్రవహిస్తుండటంతో పలు కాలనీల్లో 5 అడుగుల మేర నీరు నిలిచిపోయింది. దీంతో ఆహారం, మంచి నీళ్లు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు.కాగా, విజయవాడలోని మొగల్రాజపురంలో కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య ఐదుకు చేరింది. ఈ నేపథ్యంలో కొండచరియలు విరిగిపడిన ప్రాంతాన్ని మంత్రి నారాయణ ఆదివారం ఉదయం పరిశీలించారు. ప్రమాదంలో ఐదుగురు మృతి చెందడం బాధాకరమని మంత్రి నారాయణ విచారం వ్యక్తంచేశారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రమాదాల నివారణకు కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ప్రతీ

# భక్తుడికి తగినన్ని లడ్డూలు ఇస్తాం

టీటీడీ ఈవో జే శ్యామల రావు తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో ఆదివారం ఈవో, అదనపు సీహెచ్ వెంకయ్య చౌదరి, సీవీఎస్ఓ శ్రీధర్‌తో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఉచిత లడ్డూతో పాటు తగ్గిన రూ.50 లడ్డూలు అందించడమే లక్ష్యమన్నారు. స్వామివారిని దర్శించుకోకుండా లడ్డూల కోసం నేరుగా లడ్డూ కౌంటర్లకు వెళ్లే భక్తులకు ఆధార్‌కార్డు ద్వారా రోజువారి రెండు లడ్డూలు ఇవ్వనున్నట్లు తెలిపారు. టీటీడీ ప్రతిరోజు 3.5 లక్షల లడ్డూలను భక్తులకు విక్రయిస్తున్నదని, ఇందులో 2.5 లక్షల లడ్డూలు మాత్రమే భక్తులకు చేరుతున్నాయని, మిగిలిన లక్ష లడ్డూలు దర్శనం టోకెన్లు లేనివారు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. కొందరు దళారులు లడ్డూలను భారీ మొత్తంలో కొనుగోలు చేసి, బయట ప్రాంతాలలో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు టీటీడీ విచారణలో తెలిసిందన్నారు.అదేవిధంగా బయట పట్టణ ప్రాంతాల్లో పెళ్లిళ్లు, ఇతర కార్యక్రమాల్లో శ్రీవారి లడ్డూ ప్రసాదాలు పంచుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. టీటీడీ అనుబంధ ఆలయాలు, సమాచార కేంద్రాల్లోనూ శ్రీవారి లడ్డూ ప్రసాదాలను టీటీడీ విక్రయిస్తోందన్నారు. తిరుమలతో పాటు ఇతర ప్రాంతాలలో ఉన్న శ్రీవారి భక్తులకు లడ్డూ ప్రసాదాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా భక్తులు దళారుల బారిన పడకుండా ఉండడానికి వీలవుతుందన్నారు.

తిరుమల లడ్డూ కౌంటర్లలో విధులు నిర్వహించే కార్పొరేషన్ సిబ్బంది భారీ సంఖ్యలో లడ్డూలు విక్రయించినట్లు టీటీడీ విచారణలో గుర్తించామన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న విధానం ద్వారా టీటీడీ ఐటి వ్యవస్థ సహకారంతో గత 3 రోజులుగా, భక్తుల ఆధార్ కార్డు నమోదుతో విక్రయిస్తున్న లడ్డూలు ఎవరికి ఇస్తున్నారు ? దర్శనం చేసుకొని వారు ఎన్ని లడ్డూలు తీసుకొంటున్నారు ? తదితర విషయాలు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే సీవీఎస్ఓ, జిల్లా ఎస్పీతో సంప్రదించి లడ్డూ దళారులను గుర్తించినట్లు తెలిపారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి.. లడ్డూ ప్రసాదాల విక్రయంపై వస్తున్న వదంతులను నమ్మొద్దని ఈవో విజ్ఞప్తి చేశారు.

## భారీ వర్షాలతో తెలంగాణలో

# 117 గ్రామాలకు రాకపోకలు బంద్..!

**అక్షర విజేత,**

భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. తెలంగాణలోని పలు గ్రామాలకు సంబంధాలు తెగిపోయాయి. ఆయా గ్రామాలకు వెళ్లే రహదారులు కొట్టుకపోవడంతో.. రాకపోకలు నిలిచిపోయాయి. ఇప్పటి వరకు అందిన ప్రాథమిక సమాచారం మేరకు 117 గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయినట్లేనని పంచాయతీ, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ గుర్తించింది. ఆయా గ్రామలకు వెళ్లే రాహదారులు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయి. అత్యధికంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 33 గ్రామాలకు వెళ్లే రహదారులు దెబ్బతినగా.. కరీంనగర్‌లో 20 గ్రామాల రోడ్లు ధ్వంసమయ్యాయి. 20 గ్రామాలకు సంబంధాలు కట్ అయ్యాయి. మహబూబాద్లో 30గ్రామాలు, ఉమ్మడి మెదక్‌లో 8 గ్రామాలకు, నిజామాబాద్‌లో 7 గ్రామాలకు, నల్గొండలో 4 గ్రామాలకు వెళ్లే రహదారులు కొట్టుకపోయాయి.

ఇప్పటి వరకు కింది స్థాయి నుంచి అందిన సమాచారం మేరకు మొత్తం 117 గ్రామాలకు రాకపోకలు పూర్తి స్థాయిలో నిలిచిపోయాయి. చాలా గ్రామాలు నీట మునగడంతో గ్రామాల్లో ఇంటర్నల్ రోడ్ల డామేజ్‌ను అధికారులు అంచనా వేయలేకపోయారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత దెబ్బతిన్న గ్రామీణ రోడ్లపై స్పష్టత వస్తుందని రూరల్ ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. అయితే, యుద్ధ ప్రాతిపదికన గ్రామీణ రహదారుల పునురుద్ధరణ పనులను చేపట్టాలని పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. వర్షం తగ్గిన తర్వాత



అంచనాలు సిద్ధం చేసి దెబ్బతిన్న గ్రామాల మరమ్మతులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. వీలైనంత త్వరగా తాత్కాలిక ప్రాతిపదికనైనా గ్రామీణ రహదారుల మరమ్మతులు చేపట్టి.. పునరుద్ధరణ పనులను పూర్తి చేస్తామని పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ విభాగం ఈఎన్సీగా కనకరత్నం తెలిపారు. వర్షం తగ్గు ముఖం పట్టగానే పనులు ప్రారంభిస్తామన్నారు.

## రష్యా నిఘా తిమింగలంగా

# ప్రసిద్ధి చెందిన హ్వాల్దిమిర్ మృతి

**రష్యా అక్షర విజేత,**

రష్యా నిఘా తిమింగలంగా వార్తల్లోకెక్కిన 'హ్వాల్దిమిర్' అనే బెలుగా తిమింగలం మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. 14 అడుగుల పొడవు, 2,700 పౌండ్ల బరువు కలిగిన ఇది ఆగస్టు 31న స్టావంజర్ దగ్గరలోని బే ఆఫ్ రిసవికాలో మృతిచెంది ఉండటాన్ని స్థానికులు గుర్తించారు.2019లో ఉత్తర నార్వేలోని హామర్‌ఫెస్ట్ సమీపంలో మొదటిసారిగా ఈ తిమింగలం కనిపించింది. దానికి నార్వే నుంచి 'హ్వాల్', రష్యా నుంచి 'వాల్దిమిర్' పేర్లు కలిపి 'హ్వాల్దిమిర్' అని పెట్టారు. దీని మెడకు సెయింట్ పీటర్స్ బర్గ్ అనే లేబుల్ ఉండడంతో ఇది రష్యా నిఘావర్గంలో భాగమనే ఊహాగానాలు వెలువడ్డాయి.అప్పటి నుంచి రష్యా స్పైగా వార్తల్లోకెక్కింది. అయితే వీటిపై స్పందించిన రష్యా అది తమ వేల్ కాదని స్పష్టం చేసింది. మెరైన్ మైండ్ వ్యవస్థాపకుడు, హ్వాల్దిమిర్ సంరక్షణ బాధ్యతలు చూసుకునే సెబాస్టియన్ స్ట్రాండ్ దీని మృతిపట్ల విచారం వ్యక్తం చేశారు. దీని మరణం నార్వేలోని వేలాది మంది ప్రజల హృదయాలను తాకిందన్నారు.మరణానికిగల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. హ్వాల్దిమిర్ మృతికి ముందు ఎంతో ఆరోగ్యంగా ఉందని అధికారులు తెలిపారు.



## 12 ఏండ్లుగా అదే అలవాటు..


### రోజుకు 30 నిమిషాలే నిద్ర!



**టోక్యో, అక్షర విజేత,** ఆరోగ్యకర జీవితం కోసం రోజూ రాత్రిపూట కనీసం 8 గంటల పాటు నిద్ర పోవాలని వైద్యులు సూచిస్తుం టారు. కానీ, దీనికి భిన్నంగా జపాన్‌లో 40 ఏండ్ల దైసుకే హోరీ అనే వ్యక్తి గత 12 ఏండ్ల నుంచి విచిత్రమైన సాధన చేస్తున్నాడు.ఇంతకీ ఆయన చేస్తున్నదేమిటంటే.. రోజుకు 30 నిమిషాలు మాత్రమే నిద్రపోతున్నాడు. వారానికి 16 గంటలు జిమ్‌లో శిక్షణ తీసుకుంటున్నాడు. దీని వల్ల తాను ఎన్నడూ అలసటకు గురి కాలేదని హోరీ చెప్తున్నాడు. తినడానికి గంట ముందు కాఫీ తాగడం, ఆటలు ఆడటం ద్వారా మగతను నిరోధించవచ్చని తెలిపాడు.

## పల్స్ పోలియో ఉండగా ఇజ్రాయెల్ దాడి..

### గాజాలో 48 మంది మృతి



**గాజా: అక్షర విజేత,**

ఒక వైపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి సన్నాహాలు జరుగుతుండగా ఇజ్రాయెల్ దళాలు శనివారం గాజా స్ట్రిప్‌పై దాడి చేశాయి. ఈ ఘటనలో 48 మంది మృతి చెందారు. 25 ఏండ్ల తర్వాత టైప్-2 పోలియో వైరస్ లక్షణాలు ఒక బాలుడిలో కన్పించడంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ 6.40 లక్షల మందికి పోలియో టీకాలు వేయాలని నిర్ణయించింది.తాత్కాలిక కాల్పుల విరమణలకు ఇజ్రాయెల్ దళాలు, హమాస్ అంగీకరించాయి. శనివారం 2 వేల మంది వైద్య సిబ్బంది వివిధ ప్రాంతాల్లో వ్యాక్సినేషన్‌కు సన్నాహాలు ప్రారంభించారు. ఇంతలో, ఇజ్రాయెల్ దాడులు చేయడంతో 48 మంది మరణించారని తెలిసింది.

# ఏపీ ఎస్సీ ఎస్టీ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులుగా రాచర్ల రమేష్





**అక్షర విజేత ప్రత్తిపాడు ప్రతినిధి:**
స్థానిక ఏలేశ్వరం టౌన్ కి చెందిన రాచర్ల రమేష్, ఏపీ ఎస్సీ ఎస్టీ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ కాకినాడ జిల్లా అధ్యక్షులుగా నియమించబడ్డారు. రాచర్ల రమేష్ ను జిల్లా అధ్యక్షులుగా నియమిస్తున్నట్టు రాష్ట్ర అధ్యక్షులు బుల్లా రాజారావు,ఒక ప్రకటనలో తెలిపారు ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని ఆయన సూచించారు,ఈ సందర్భంగా రాచర్ల రమేష్ మాట్లాడుతూ నన్ను నమ్మి ఇంత పెద్ద బాధ్యత అప్పచెప్పినందుకు రాష్ట్ర అధ్యక్షులు బొల్లా రాజారావు గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు ఎస్సీ ఎస్టీల అభివృద్ధి కోసం తన శక్తిమించి పనిచేస్తానని తెలిపారు

# సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించండి

## - దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు





**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం మండల పరిషత్ అధ్యక్షులు కే వి కే దుర్గారావు అధ్యక్షతన మండలంలోని వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో ఎంపీపీ కేవీకే దుర్గారావు మాట్లాడుతూ. కురుస్తున్న భారీ వర్షాలకు పారిశుధ్యం వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ప్రజలకు సీజనల్ వ్యాధుల ప్రబలకుండా తగన చర్యలుద చేపట్టాలన్నారు. వైద్య సిబ్బంది ప్రజలకు వారు తాగే మంచినీరు కాచి చల్లార్చిన నీరు తీసుకోవాలని. తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు డ్రైనేజీలను శుభ్రం చేయించాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రజలు తాగే వాటర్ ట్యాంకుల వద్ద కాచి చల్లార్చిన నీరు మాత్రమే తాగాలని. బ్యానర్లను ఏర్పాటు చేయాలని. తెలిపారు. ఈ సమావేశంలో తాసిల్దార్ కే రాజ్యలక్ష్మి, ఇంచార్జ్ ఎంపీడీవో పి ప్రభాకర్ రావు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ తయారీ కేంద్రంపై పోలీసులు దాడి నలుగురు అరెస్ట్

## జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్





**అక్షర విజేత, నల్లజర్ల**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం గంటా వారి గూడెంలో ఈజీ మనీ కి అలవాటు పడి బయట వ్యక్తులతో చేతులు కలిపి డ్రగ్స్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన వ్యక్తులను నల్లజర్ల మండలం ఘంటావారిగూడెంలో పట్టుకోవడం జరిగిందని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ.డి నర్సింహ కిషోర్ తెలియజేశారు. ఆదివారం జిల్లా ఎస్పీఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగంలో లేని వేరుశనగ ఫ్యాక్టరీని అనువుగా చూసుకుని డ్రగ్స్ తయారీ యూనిట్ను ప్రారంభించారని అన్నారు. ఈ కేంద్రంలో తెలంగాణ నార్కిటిక్ బ్యూరో అధికారులు పరిశోధన చేయగా ఆల్ఫ్రాజలం అనే మత్తు పదార్థాన్ని తయారు చేస్తున్నట్లు ధ్రువీకరించారని తెలియజేశారు.నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేశామని తెలియజేశారు. ఈ కేసును కొవ్వూరు డిఎస్పి జి దేవకుమార్ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్. నక్క శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీహరిబాబు, సిబ్బంది నీ జిల్లా ఎస్పీ అభినందించి రివార్డులు ప్రకటించారు.


# ఆసుపత్రికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలో ఫించన్ పంపిణీలో బాధ్యత వహించిన ఏఎన్ఎం సోమశెట్టి అచ్చుమ్మ తన పరిధిలోని ఫించన్ దారురాలైన కలిదిండి ఈశ్వరి జిఎస్ఎల్ హాస్పిటల్ నందు న్యూరో సంబంధిత శస్త్రచికిత్స చేయించుకుని ఉన్న సందర్భంగా ఆమెకు పింఛన్ అందించేందుకు భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉదయమే యర్నగూడెం బస్టాండ్ వద్ద వేచి ఉండగా విషయం తెలుసుకున్న తెదేపా నాయకులు బళ్ల సూర్యచక్రం అచ్చుమ్మను తన కారులో జీఎస్ఎల్ హాస్పిటల్ వద్దకు తీసుకొనివెళ్లి ఈశ్వరికి ఫించన్ అందించారు సూర్యచక్రం వెంట తెదేపా నాయకులు



# యువకుడి ఆత్మహత్య ...... సూసైడ్ లెటర్

**అక్షర విజేత చిలకలూరిపేట**
చిలకలూరిపేట పట్టణంలోని పెదనందిపాడు రోడ్డు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ గా పనిచేస్తున్న వసంతరావు (35) అనే వ్యక్తి శనివారం ఉదయం డ్యూటీకి వచ్చి ఆసుపత్రి గదిలోనే ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతను వ్రాసిన సూసైడ్ నోట్ లో తన మృతికి కారణాలు వ్రాశాడు..



# క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర

**అక్షర విజేత చిలకలూరిపేట**
ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా సామజిక కార్యక్రమం లో భాగంగా చిలకలూరిపేట జనసేన పార్టీ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ ఆధ్వర్యంలో ఈ రోజు మొక్కలు నాటటం జరిగింది...
అక్షర విజేత, దేవరపల్లి



# దేవరపల్లి మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ పి . ప్రశాంతి





**అక్షర విజేత తూర్పుగోదావరి** జిల్లా గోపాలపురం నియోజకవర్గం
దేవరపల్లి మండల. త్యాజంపూడి గ్రామంలో ఆదివారం తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పర్యటించారు. అల్పపీడనం కారణంగా కురిసిన వర్షాలకు. వరద ఉధృతి కారణంగా త్యాజంపూడి గ్రామంలో ఉన్న బర్ల వాగు నాలుగు చోట్ల గండి పడింది. ఈ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పరిశీలించారు. సందర్భంగా ఈ వాగు కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా స్థాయి అధికారులు. దేవరపల్లి తాసిల్దార్ కే రాజ్యలక్ష్మి. సిబ్బంది ఉన్నారు.
దేవరపల్లి మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ పి . ప్రశాంతి

# వీధి కుక్కల దాడిలో వృద్ధుడికి గాయాలు



అక్షరవిజేత, రామసముద్రం :మండలం పెద్దకురుపల్లి పంచాయతీ తిరుమల రెడ్డి పల్లి లో వీధి కుక్కల దాడిలో వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. కే. రామప్ప(65)పై వీధికుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. వీధి కుక్కల కారణంగా భయాందోళన చెందుతున్నట్లు స్థానికులు తెలిపారు. ఇంతకు ముందు ఎన్నోసార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి కుక్కల భారీ నుండి కాపాడాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# గంట వారి గూడెంలో డ్రగ్స్ కలకలం

**అక్షర విజేత, నల్లజర్ల**

నల్లజర్ల మండలం గంటావారిగూడెం గ్రామంలో మాదకద్రవ్యాలను(డ్రగ్స్) తయారు చేస్తున్న ముఠా గుట్టు రట్టయింది జిల్లా ఎస్ పి.నరసింహ కిషోర్ తెలిపిన వివరాల ప్రకారం, తెలంగాణ నార్కోటిక్,కట్రోల్, బ్యూరో అధికారులకు అందిన సమాచారం మేరకు.31వ.తేది. శనివారం రాత్రి 11 గంటలకు వరకు తనిఖీలు నిర్వహించగా, ఆల్ ప్రో జోలం. అను డ్రగ్(మత్తుమందు) కు సంబంధించిన ముడి పదార్థాలు. స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంట వారి గూడెం గ్రామానికి చెందిన బాలకృష్ణ అనే వ్యక్తికి సంబంధించిన వేరుశెనగ గుళ్ళ ఫ్యాక్టరీ నష్టాల కారణంగా దాన్ని ఉత్పత్తిని నిలుపుదల చేసి దాని వెనుక సీక్రెట్ చాంబర్ లాగా కొంత భాగాన్ని నిర్మించి ఆల్ఫ్రోలం తయారు చేసేందుకు కావలసిన ఎక్కువప్మెంట్ మిషనరీ పెట్టుకునీ దాంతో రా మెటీరియల్ కూడా సమకూర్చుకున్నట్లు సమాచారం అందుకున్న వెంటనే తాము వారిని పట్టుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. నల్లజర్ల లో ఇది మొట్టమొదటిసారి జరిగిందని దీని తయారుచేసి తెలంగాణకు, సప్లై చేయనున్నట్లు తెలిపారు. విచారణలో ఎక్కడెక్కడ లింకులు ఉన్నాయో తెలుసుకుని వీరుపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు దీన్ని తయారు చేయడానికి రెండు డిఫరెంట్ సాల్వెంట్స్ ఉంటాయన్నారు ఆయిల్ బాద్సు అనేవి రెండు ఉంటాయి అన్నారు స్వాధీనం చేసుకున్న వాటిలో రెండు ఆయిల్ బాద్స్, మిషన్లు, వ్యాక్యూమ్ పంపు, ఓవెన్, ఉన్నాయి అన్నారు. దీని ప్రాసెస్ తెలిసిన టెక్నీషియన్స్ ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు ఇది ప్రస్తుతం నూతన యంత్ర పరికరం అన్నారు. ప్రభుత్వం 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా డ్రగ్స్ పైన గంజాయి పైన జాయింట్ ఆపరేషన్ చేయడం జరిగిందని ఇలాంటి వారందరి పైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు ప్రజలు ఎవరు సహకరించొద్దని సూచించారు. ఈ కేసును కొవ్వూరు డిఎస్పి జి దేవకుమార్ దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో అత్యంత చాకచక్యంగా వ్యవహరించిన నల్లజర్ల సిఐఎన్ శ్రీనివాస్ , సబ్ ఇన్స్పెక్టర్ శ్రీహరిబాబును, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు, వారికి రివార్డులు ప్రకటించారు



## నేడు విద్యా సంస్థలకు సెలవు

# జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**అక్షరవిజేత వాజేడు**

ములుగు జిల్లా లోనిభారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు .ఈ నెల 2వ తేదీన (సోమవారం) సెలవును ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు విధిగా ఈ ఆదేశాలను పాటించాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతో విద్యా సంస్థలకు ముందస్తుగానే సోమవారం సెలవు ప్రకటించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.



# మానవత్వం చాటుకున్నా భూక్యా దేవీలాల్, హరిలాల్ సోదరులు

**అక్షరవిజేతం విశాల భారతి, నరసింహుల పేట :**

కొత్త తండ జగ్గు తండ గ్రామ పంచాయతీ పరిధిలోని నివాసి భూక్య ఈరూ / భూక్య సన్మా ఇల్లు భారీ వర్షానికి ఇంటి గోడ కూలీ భాధితులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు సమాజ సేవకులు గిరి పుత్రులు పెద్ద నగరం స్టేజి గ్రామ పంచాయతీ వాస్తవ్యులు భూక్యా దేవీలాల్ హరిలాల్ సోదరులు తక్షణమే స్పందించి వారి కుంటుంబానికి మనో ధైర్యం కల్పించి తాత్కాలికంగా పునరావాసం ఏర్పాటు చేసుకోవడం కోసం ఇనుప రేకులు ఇప్పిచడం జరిగింది, అందుకు భాధిత కుటుంబం సభ్యులు మాకు ఈ సమయంలో అండగ ఉన్న దేవీలాల్ హరిలాల్ సోదరులకు మనస్ఫూర్తిగా ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు గోప తండ మాజీ ఉప సర్పంచ్ అజ్మీరా రాజేందర్ నాయక్ జగ్గు తండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజ్మీరా ఈరు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ నాయక్ రవి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## అంతర్ రాష్ట్ర మారకద్రవ్యాల రాకెట్ ముఠా అరెస్ట్.! భారీగా గంజాయి పట్టివేత.

## వివరాలు వెల్లడించిన రాచకొండ పోలీస్ కమిషనర్

**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:**

ఈ మధ్యన గంజాయి మారకద్రవ్యాల రాకెట్ ముఠా విచ్చలవిడిగా హల్చల్ చేస్తునే ఉన్నారు.పోలీసులు ఎంత పగడ్బందీగా తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకున్నా గాని ఎక్కడో ఓ మూలానా గంజాయి దొంగలు పట్టుబడుతూనే ఉన్నారు.రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు(ఐపిఎస్),తెలిపిన వివరాల ప్రకారం...ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ఇద్దరు స్నేహితులు ఏ-1 సంతోష్ సర్కార్(78), తండ్రి పేరు బోలా నాథ్,ఒడిస్సా రాష్ట్రం,ఏ-2 విశ్వజిత్ మధు(31),తండ్రి పేరు శివకుమార్, కలిమెలా గంప కుంట, మల్కాన్ గిరి జిల్లా,ఒడిస్సా రాష్ట్రం ఇద్దరు కలిసి గుర్తు తెలియని వ్యక్తితో తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి, హైదరాబాద్ వచ్చి కొందరకాలను గ్రామంలో కార్మికులకు విక్రయించి,అధిక లాభాలు పొందుతూ అక్రమ మార్గంలో బ్రతుకుతున్నాడు.అయితే ఇది జరుగుతున్న సంఘటన తెలుసున్న మహేశ్వరం జోన్ బృందం ఆదిభట్ల పోలీసులతో కలిసి పక్కా ప్రణాళికతో పట్టుకున్నారు.నిందితుల నుంచి 5.3 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.దీంతో పాటు వారి వద్ద నుంచి రెండు మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు మీడియాకు తెలిపారు. గంజాయి కేసులు చేదించి పట్టుకున్న వారిలో మహేశ్వరం డిసిపి, కే మురళీధర్, ఎల్బీనగర్ మహేశ్వరం డీసీపీ ఎస్ఓటి,కే పి వి రాజు,ఇబ్రహీంపట్నం అసిస్టెంట్ కమిషనర్ పోలీస్, ఎస్ రాఘవేందర్ రెడ్డి,ఉన్నారు...



## గడ్డెన్నవాగు ప్రాజెక్టును సందర్శించిన మున్సిపల్ కమిషనర్. పట్టణ సీఐ రాజారెడ్డి



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి**

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో భైంసా గడ్డేన్న సుద్ధ వాగు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో ఆదివారం మున్సిపల్ కమిషనర్ రాజబాబు, పట్టణ సీఐ రాజారెడ్డి. ప్రాజెక్టును సందర్శించారు. కమిషనర్ మాట్లాడుతూ ఎగువ ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నందున భారీగా వరద నీరు ప్రాజెక్టులోకి వస్తుందని అన్నారు. పరిసర ప్రాంత పత్రిజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన దృష్ట్యా, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ, అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఉన్నామని సీఐ రాజారెడ్డి అన్నారు.మరియు రాగాల 48 గంటలలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.

## భారీ వర్షాలు కురుస్తున్నందున అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి

### - రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి**

భారీ వర్షాలు కురుస్తున్నందున అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులను ఆదేశించారు.ఆదివారం హైదారాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లాల్లో నమోదైన వర్షపాతం వివరాలను, కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కేంద్రాల్లో నిరంతరం కంట్రోల్ రూమ్ లను నిర్వహిస్తూ ప్రజలనుంచి ఫిర్యాదులు అందిన వెంటనే అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. వరదలు ఎక్కువ వచ్చే అవకాశం ఉన్న ప్రాంతాలలో బోట్లను సమకూర్చుకోవాలన్నారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలన్నారు. అన్ని జిల్లాల పరిస్థితులను రాష్ట్ర యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఇబ్బందులు రానీయకుండా అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, భారీ వర్షాల వలన ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉందని తెలిపారు. శిధిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి, వాటిలో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వరదలు సంభవించే అవకాశం ఉన్న లోతట్టు ప్రాంతాలను గుర్తించి వారిని తాత్కాలిక పునరావాస కేంద్రాలకు తరలించడంతో పాటు ప్రజలెవరూ చెరువులు కుంటల వద్దకు చేపల వేటకు వెళ్లకుండా ప్రాజెక్టుల పరిసరాలలో పోలీసులు నిఘా ఉంచామని తెలిపారు. దెబ్బతిన్న రోడ్లను మూసివేసి, తాత్కాలికంగా ప్రత్యామ్నాయ రోడ్డు మార్గాలను అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వరదల వల్ల వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున నిరంతరం పారిశుధ్య కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, ప్రాజెక్టు పరిసర ప్రాంతాలలో, చెరువులు కుంటలు, లోతట్టు ప్రదేశాలలో పోలీసు నిఘా ఉంచడంతో పాటు ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉందని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# శ్రీశైలంలో వర్షాల వలన ఇబ్బందులు లేకుండా చర్యలు





**అక్షరవిజేత, శ్రీశైలం :**శ్రీశైలంలో భారీ వర్షాల వలన ఇబ్బందులు లేకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు ఆదివారం పరిపాలన కార్యాలయం భవనంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ వర్షాల వలన దేవస్థానం పరిధిలో తగు సహాయ చర్యలు చేపట్టేందుకు మరియు అవాంఛనీయ సంఘటనలు నిరోధించేందుకు శనివారం రాత్రి నుంచి అన్నప్రసాదవితరణ భవన ప్రాంగణములో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు నిరంతరం పని చేస్తుండాలన్నారు.అదేవిధంగా స్థానికులు మరియు యాత్రికులు అత్యవసర సమయాలలో సంప్రదించేందుకు ఏర్పాటు చేయబడిన ఫోన్ కనెక్షన్ కూడా వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు అందుబాటులో ఉండాలన్నారు. స్థానికులు మరియు యాత్రికులు కంట్రోల్ రూములో ఏర్పాటు చేసిన ఫోన్ నెం: 08524-293015 ద్వారా దేవస్థానాన్ని సంప్రదించవచ్చునన్నారు.వర్షాలు తగ్గేంతవరకు కూడా పాతాళగంగమార్గములోని దేవస్థానము డార్మిటరీలో భక్తులకు ఉచిత సదుపాయాన్ని కల్పించాలన్నారు. ఈ ఉచిత వసతి కల్పన విషయాన్ని దేవస్థానం ప్రసార వ్యవస్థ మైకు ద్వారా భక్తులకు తెలియజేస్తుండాలన్నారు.టూరిస్టు బస్టాండ్ వద్దగల డార్మిటరీలలో కూడా వర్షాలు తగ్గేంతవరకు భక్తులకు ఉచిత వసతి కల్పించాలి అదేవిధంగా హాటకేశ్వరం వద్దగల యాత్రిక సౌకర్య కేంద్రం వద్ద కూడా వర్షాలు తగ్గేంత వరకు ఉచిత వసతికి ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి, ప్రధానార్చకులు, సీనియర్ వేదపండితులు, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు, అన్ని విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రి నూతన అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారం

**అక్షర విజేత కోటనందూరు.**కాకినాడ జిల్లా, తుని ఏరియా ఆసుపత్రి నూతన అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారం చేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్న అధ్యక్షతన ప్రమాణ స్వీకారం మహోత్సవంలో చైర్ పర్సన్ గా తుని ఎమ్మెల్యే యనమల దివ్య, సభ్యులుగా కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు తట్టవర్తి రాజా, డాక్టర్ విజయ్, డాక్టర్ గంట్ల చిన్నారావు, పెద్దాపురం ఆర్టీవో సీతారామరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ స్వప్న, పూడి సత్యవేణి, ఏ పీ ఎం ఎస్ ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ రత్నరాజు, మున్సిపల్ కమిషనర్ ఏ వెంకటరావు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ సుబ్బారావు, అడిషనల్ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రమేష్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దివ్య మాట్లాడుతూ నిరుపేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందేలా ఆసుపత్రిని అభివృద్ధి పరుస్తామని అన్నారు. తుని ఏరియా ఆసుపత్రి ఇంత అభివృద్ధి జరగడానికి కారణం తన తండ్రి మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు 30 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా చేర్చారని తెలియజేశారు. ఆసుపత్రికి అన్ని మౌలిక వసతులతో కూడిన ముఖ్యమైన యూనిట్లను సమకూరుస్తానని తెలియజేశారు. ఈ ప్రాంతంలో థైరాయిడ్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని గుర్తించి థైరాయిడ్ యూనిట్ కు అనుమతులు తెచ్చానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, యనమల రాజేష్ ,తుని మున్సిపల్ మాజీ చైర్మన్ కూసుమంచి శోభారాణి సత్యనారాయణ, దూలం మాణిక్యం, పరవాడ తాతబాబు, తుని ఎంపిపి డాక్టర్ బొప్పన రాము, మల్ల గణేష్, కుక్కడపు బాలాజీ, దంతులూరి శ్రీనివాసరాజు, మాజీ ఎంపీపీ లు దంతులూరి చిరంజీవి రాజు, అంకం రెడ్డి నానబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.




# తాండవ నది పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**అక్షర విజేత కోటనందూరు.**

తాండవ జలాశయం నీటిమట్టం ప్రమాద స్థాయికి చేరువలో ఉంది. వర్షాలు ఇంకా పడుతున్నందున నీటిమట్టం పెరిగే అవకాశాలు ఉన్నాయి. దీంతో నీటిమట్టాన్ని రేయింబవళ్లు నిరంతరం పరిశీలించాలని ఎమ్మెల్యే యనమల దివ్య జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. ఇన్ ఫ్లో నుబట్టి అదనపు నీటిని ఎప్పటికప్పుడు తక్కువ పరిణామంలో విడిచి పెట్టాలని ఆదేశించిన ఆమె నదీ పరివాహక ప్రాంతంలో గల తుని కోటనందూరు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. తాండవ జలాశయం గరిష్ట నీటి మట్టం 380 అడుగులు. ప్రస్తుతం 378 అడుగులకు నీటిమట్టం తాకింది. ఈ నేపథ్యంలో ఇన్ ఫ్లో ను బట్టి అదనపు నీటిని ఎప్పటికప్పుడు నదిలోకి విడుదల చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో స్పిల్ వే గేట్లు ఎత్తి అదనపు నీటిని నదిలోకి విడుదల చేస్తున్నారు. దీంతో తాండవ నది వరద నీటితో పరవళ్ళు తొక్కుతోంది. కోటనందూరు అల్లిపూడి బొద్దవరం, తుని పట్నాల వద్ద తాండవ ప్రమాద స్థాయికి మించి ప్రవహిస్తుంది. ఇవాళ ఎమ్మెల్యే యనమల దివ్య తుని వంతెనపై నుంచి తాండవ వరద పరిస్థితిని పరిశీలించారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు ప్రజలను జాగృత పరచాలని ఆదేశించిన ఎమ్మెల్యే ప్రజలు కూడా తాండవా నీటి ప్రవాహాన్ని పసిగట్టిన తర్వాతే నదికి అవతల వైపుకు వెళ్లాలని కోరారు. మరోవైపు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తుని మున్సిపాలిటీలో శానిటేషన్ ను మరింత మెరుగు పర్చాలని ఆమె ఆదేశించారు.



## బెల్లంపల్లి పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేతా శ్రీధర్

**అక్షరవిజేత, బెల్లంపల్లి :**

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామి ఆదేశాల మేరకు బెల్లంపల్లి పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, గత రాత్రి నుండి కురుస్తున్న అకాల వర్షాలను దృష్టిలో పెట్టుకొని వాతావరణ శాఖ వారి సూచనల మేరకు ఇంకా 72 గంటలు అంటే (3)మూడు రోజులు వర్షాలు ఉన్నాయని తెలిపారు.కావున పట్టణ ప్రజలు వర్షాల వల్ల ఇబ్బందులు పడకూడదని, ఎవరికైనా ఇబ్బంది ఉన్నవాళ్లు అంటే వరద నీరు ఇంట్లోకి రావడం లేదా కాలనీ రోడ్డు అంతా కూడా నీటితో మునిగిపోవడం, ఎవరిదైనా పాత ఇల్లు ఉంటే ప్రమాదం సంభవించి ఇల్లు కూలడం అటువంటి సంఘటనలు సంభవించినప్పుడు ఈ యొక్క క్రింద తెలిపిన మాన్సూన్ ప్రిపేర్ ఎమర్జెన్సీ స్పెషల్ టీమ్స్ సభ్యులు నంబర్స్ కి ఫోన్ చేయగలరు మీరు ఎమర్జెన్సీ గా ఫోన్ చేయవలసిన ఫోన్ నెంబర్స్ జూనియర్ అసిస్టెంట్ సునీల్, 9059656346, శ్రీనివాస్ ,శానిటేషన్ జవాన్ ,8074296900, ఇంద్ర పాల్, శానిటేషన్ జవాన్,960382743 నెంబర్ ల పై సంప్రదించాలని సూచించారు.



## పొరుగుసేవల ఉద్యోగి కుటుంబానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పరామర్శనిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని

## పోలీసులకు ప్రత్తిపాటి ఆదేశం

**అక్షర విజేత చిలకలూరిపేట**

చిలకలూరిపేటలో అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన పొరుగు సేవల ఉద్యోగి కరసాల వసంతబాబు కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. మొదట స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో వసంతబాబు మృతదేహాన్ని సందర్శించిన ఆయన అతడి కుటుంబసభ్యులతో మాట్లాడారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులతో మాట్లాడి కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని ఆదేశించారు. గత నెల 31న చిలకలూరిపేట దాసరికాలనీలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డేటా ఎంట్రీ ఆపరేటర్గా పనిచేస్తున్న కరసాల వసంతరావు అనుమానాస్పదస్థితిలో పంకాకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఎంతో విషాదకరమన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి వసంతబాబు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.ద



## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ.

## - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**అక్షర విజేత ,చిత్తూరు బ్యూరో**

సెప్టెంబర్ 2 తేదీన సోమవారం చిత్తూరు కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ను ఉ.10 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్ లోని నూతన సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. దీని తో పాటు నియోజక వర్గ,మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు..

## నేడు పాఠశాలలకు సెలవు

## - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**అక్షర జ్యోతి , చిత్తూరు బ్యూరో**

సెప్టెంబర్ 2వ తేది సోమవారం చిత్తూరు జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, జూనియర్ కళాశాలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున చిత్తూరు జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలకు, జూనియర్ కళాశాల కు ప్రభుత్వ శెలవు దినముగా ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు.

# స్వర్ణ ప్రాజెక్టు పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి**

భారీ వర్షాలు కురుస్తున్నందున ఆదివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి స్వర్ణ ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రాజెక్టు దగ్గర నిరంతరం పోలీసుల నిఘా ఉంచాలన్నారు.ప్రాజెక్టులోకి వస్తున్న వరద నీటి వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు పరిసరాలలోనికి సందర్శకులను అనుమతించవద్దని.అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లయితే ప్రాజెక్టు అలారం మోగించి.చుట్టుపక్కల ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రాజెక్టు నుంచి వదులుతున్న నీటి వివరాలను నిరంతరం సమీప గ్రామాల ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రాజెక్టు ఆయకట్టు రైతులను అప్రమత్తం చేయాలనీ.ప్రజలెవరూ చేపల వేటకు వెళ్లకుండా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.భారీ వర్షాలతో ప్రాజెక్టు లోకి వరద నీరు భారీగా చేరే అవకాశం ఉన్నందున అధికారులు అందుబాటులో ఉంటూ పరిస్థితిని నిరంతరం తెలియజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు రవీందర్.లక్ష్మి.డిఎస్పీ గంగారెడ్డి.తాహసిల్దార్ శ్రీదేవి. ఎంపీడీవో లక్ష్మీకాంత్. అధికారులు.సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.









# వీర విహారం చేస్తున్న వీధి కుక్కలు ఓ వృద్ధుడు పై దాడి గాయపడిన వృద్ధుడు

**రామసముద్రం. సెప్టెంబర్ 1 అక్షర విజేత.**

మండలంలోని ప్రజలు ఇంటి నుంచి బయటకి రావాలంటే జనం భయంతోనానికి గురి అవుతున్నారు.ఎన్ని సార్లు మోర పెట్టుకున్న పట్టించుకోని అధికారులు ఒంటరిగా బయటికి రావాలంటే భయం అనేక సార్లు ప్రజలమీద దాడి చేస్తున్న వీధి కుక్కలు పిల్లలను స్కూలుకు వదలాలంటే భయం అయినా పట్టించుకోని అధికారులు పెద్దకురుపల్లి పంచాయతీ తిరుమల రెడ్డి పల్లి లో వీధి కుక్కల దాడిలో వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. కే. శ్రీ రామప్ప(65)పై వీధికుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన తిరుమల రెడ్లపల్లి లో చోటుచేసుకుంది.శ్రీ రామప్ప మాట్లాడుతూ మాగ్రామం లో వీధి కుక్కలు ఎక్కువయ్యాయి వాటి కారణంగా భయాందోళన చెందుతున్నట్లు ఆయన తెలిపారు. ఇంతకు ముందు ఎన్నోసార్లు ఈ విషయము పైన పత్రికల్లో రాసిన అధికారులు మాత్రం నిమ్మకనీరెక్కినట్లు చోద్యం చూస్తున్నారు.చెప్పినా పట్టించుకోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి కుక్కల భారీ నుండి కాపాడాలని ఆవేదన వ్యక్తం చేశారు.మండలం లో జనం కంటే కుక్కలు ఎక్కువ అవుతాయన్నారు.ప్రజాప్రతి నిధులైన పట్టించుకుని అధికారులు ద్వారా ఈ కుక్కల బెడదనుంచి తమను రక్షి%శీ%చాలని కోరుతున్న గ్రామ,మరియు మండల వాసులు తెలిపారు.

# అనుమతి లేకుండా చీటీలు వేసే వారికి జిల్లా ఎస్పీ హెచ్చరిక

- రిజిస్ట్రేషన్ లేకుండా చీటీలు వేస్తూ ప్రజలను మోసగించే వారి పట్ల చర్యలు ఉంటాయి
- జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు

**అక్షర విజేత, చిత్తూరు బ్యూరో**

జిల్లాలో ప్రభుత్వ అనుమతి లేకుండా చీటీలు నిర్వహిస్తూ ప్రజలను మోసగించే వారి పట్ల కఠిన తరంగా వ్యవహరిస్తామని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదివారం తెలియజేశారు. స్థానిక పోలీసు కార్యాలయంలో ఆయన సిబ్బందితో మాట్లాడుతూ ప్రజలకు సూచిస్తూ, చిట్స్ లో పాల్గొనే ముందు జాగ్రత్త వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ప్రజలు తమ కుటుంబ అవసరాలు, పిల్లల చదువులు, ఆరోగ్య ఖర్చులు మరియు ఇతర ఆర్థిక అవసరాల కోసం కష్టపడి సంపాదించిన డబ్బును చిట్స్ వంటి రిజిస్ట్రేషన్ లేని, నియంత్రణ లేకపోయిన వ్యవస్థల్లో పెట్టకుండా ఉండాలని హెచ్చరించారు.అధిక లాభాల ఆశ చూపిస్తూ అనధికారిక చీటీల పేరుతో మోసాలు జరిగే అవకాశాలు గ్రామస్థాయిలో ఎక్కువగా ఉంటాయని, ఇలాంటి పథకాల్లో చేరితే వారు తమ సంపాదనను కోల్పోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. ఇలాంటి మోసాలకు గురైన ప్రజలు ఆర్థికంగా భారీ నష్టాన్ని చవిచూసి, వారి కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉందని, దీని వల్ల వారిలో మానసిక ఒత్తిడులు, బాధలు పెరుగుతాయని చెప్పారు.అందువల్ల, ప్రజలు ఎప్పటికప్పుడు తగిన శ్రద్ధ తీసుకొని, రిజిస్ట్రేషన్ మరియు ప్రభుత్వం ద్వారా నియంత్రణ ఉన్న చీటి సంస్థలలోనే సభ్యత్వం తీసుకోవాలని, ఎవరికీ తమ కష్టార్జిత డబ్బును ఇచ్చేముందు పూర్తిగా పరిశీలించాల్సిన అవసరం ఉందని చిత్తూరు ఎస్పీ తెలియజేశారు. ఎక్కడైనా ఇబ్బందులు జరిగితే ఫిర్యాదు చేయవచ్చు అన్నారు.

ఫోటో రైట్ అప్

- మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు



# కొండవీడు ఘాట్ రోడ్డు వెంబడి విరిగిపడిన కొండచరియలు



**అక్షర విజేత కొండవీడు**

ఎడ్లపాడు మండల పరిధిలోని కొండవీడు ఘాట్ రోడ్డు వెంబడి కొండచరియలు విరిగిపడిన దృష్ట్యా, కొండవీడు నగరవనం సందర్శకుల కోసం సోమవారం (2-09-24) మంగళవారం (3-09-24) మూసివేయబడుతుంది. ఘాట్ రోడ్డుపై పడిన బండరాళ్లను ఆర్అండ్బీ శాఖ సహకారంతో తొలగిస్తాము. అని ఎన్. రామ చంద్రరావు జిల్లా అటవీ అధికారి పల్నాడు జిల్లా వారు తెలిపారు.

# పూడికతీతలు, ఆక్రమణల తొలగింపుతోనే ముంపు సమస్యలకు పరిష్కారం: ప్రత్తిపాటి

## చిలకలూరిపేటలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్తిపాటి పర్యటన





**అక్షర విజేత చిలకలూరిపేట** జనావాసాల్లో దోటు చేసు కున్న ఆక్రమణల తొల గింపు, డ్రెయినేజీల్లో పూడిక తీతతోనే భారీవర్షాల సమయంలో ముంపు సమ స్యల నుంచి శాశ్వత పరిష్కా రం లభిస్తుందన్నారు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మె ల్యే ప్రత్తిపాటి పుల్లారావు. చిలక ˇలూరిపేట పట్టణంలో సాధిం చిన ఫలితాలే అందుకు నిదర్శమన్నారు. గత నెల రోజులుగా ఆక్రమణలు తొలగి స్తుంటే అభ్యంతరాలు చెప్పిన వారే ఇప్పుడు ఫలితాలు చూసి అభినందిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారాయన. కుండపోత కారణంగా చిలకలూరిపేటలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పర్యటించారు. గడియార స్తంభం సెంటర్, కళామందిర్ సెంటర్, మార్కెట్ సెంటర్లో వరదనీరు నిల్వ ఉన్న ప్రాంతాలు, డ్రైనేజీలు పరిశీలించి మున్సిపల్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం మాట్లాడిన ఆయన 50 ఏళ్లలో ఎప్పుడూ ఇంత వర్షపాతం నమో దు కాలేదన్నారు. వాటికి తోడు గత పాలకుల నిర్లక్ష్యం, పట్టణాల అభివృద్ధిని గాలికి వదిలేయడం తో ఎక్కడి నీరు అక్కడ నిలిచిపోతోందన్నారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం, పూడికతీత చేపట్టకపోవడం, డ్రైనేజీ వ్యవస్థను నిర్లక్ష్యం చేయడం వల్లనే రాష్ట్రమంతా కొన్ని ప్రాంతాలు నీట మునిగాయన్నారు. 2నెలలుగా సీఎం చంద్రబాబు, పురపాలక మంత్రి నారాయణ చొరవతో పూడికతీతల కోసమే మున్సిపాలిటీలకు నిధులు కేటాయించడం, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంచాయతీలకు కొంత నిధులు ఇవ్వడంతో పనులు జరిగి కొన్నిప్రాంతాల్లో ముంపు బారి నుంచి తప్పించుకున్నామన్నారు. చిలకలూరిపేటలో 2 నెలలుగా మున్సిపల్ కమిషనర్ గోవిందరావు, సిబ్బంది డ్రైన్లలో పూడికతీయడం పనులు చేపట్టారని... వారిని అభినందించారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి. డ్రైన్లలో పూడికతీత, ఆక్రమణల్లో ఉన్నవారు ఎవరికి వారు స్వచ్ఛందంగా కొన్ని ప్రాంతాల్లో పూడికతీయడం, కొన్ని ప్రాంతాల్లో ఆక్రమణలను తొలగించి పూడికతీయడం జరిగిందన్నారు. వాటి ఫలితాలు ఇప్పుడే కనిపిస్తున్నాయన్నారు. 15-20 రోజుల క్రితం కురిసిన వర్షాలకు ఎక్కడికక్కడ పట్టణంలో నీరు నిలిచి ఇళ్లు, దుకాణాల్లోకి రావడంతో పాటు రోడ్లన్నీ జలమయం అయ్యాయని... వరదంతా బయటకు వెళ్లిపోవడం చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. పనిచేసే ముఖ్యమంత్రి, పురపాలక మంత్రి ఉంటే ఫలితం ఎలా ఉంటుందో చిలకలూరిపేట ప్రజలు స్వయంగా చూశారన్నారు. పూడికతీతలు మొత్తం పూర్తయిన తర్వాత మార్కింగ్ ఇస్తారని, ఎవరూ నష్టపోకుండా, ఉపాధి కోల్పోకుండా అందరికి సహాయం చేయడం జరుగుతుందన్నారు. పూడికతీత వల్లన అంటువ్యాధులు, విషజ్వరాలు రాకుండా పట్టణ ప్రజలు అన్ని రకాలుగా కూడా ఫలితాలను చూస్తారని, ఈ భారీ వర్షాల కారణంగా పట్టణంలో ఎంత వర్షం కురిసినా నీరు నిలబడదు అనేటువంటి దానికి గత మూడ్రోజులుగా కురిసినటువంటి వర్షాన్ని ప్రధానంగా చూశారన్నారు. ఎక్కడైనా కొంతమంది ఇబ్బందిపడటం, నష్టపోయి ఉంటే అర్థం చేసుకోవాలని కోరారు. రోడ్లకు ఇరువైపు కాస్త వెనక్కి జరిగితే ఎంత సౌకర్యంగా ఉంటుందో కూడా ఇప్పుడు ప్రజలందరికీ అర్థం అవుతోందన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి. ఆక్రమణల తొలగింపుతో పట్టణంలో కొంతమంది బాధపడ్డా మెజార్టీ ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారని తెలిపారు. దీనిపై కూడా కొంతమంది తనపై దుష్ప్రచారం చేశారని, బాధతో మాట్లాడినవారు ఉన్నారని, వీటన్నింటినీ అర్థం చేసుకోవాలని కోరారు. మూడ్రోజులుగా కురిసిన వర్షాలకు పట్టణంలో ఏ ఒక్కరూ ఇబ్బందిపడలేదంటే పట్టణ ప్రజల సహకారమే దీనికి ప్రధాన కారణమని, డ్రైనేజీల్లో పూడికతీయడం వల్లనే ఎక్కడా చుక్క నీరు నిలబడకుండా బయటకు వెళ్లిపోయిందన్నారు. పట్టణంలో నీరు నిలబడిందని మీడియా తరఫున గానీ ప్రజల నుంచి గానీ తనకు ఒక్క ఫోన్ కాల్ కూడా రాలేదన్నారు. ఏ డ్రైనేజీ చూసినా బ్రహ్మాండంగా పారుతుందన్నారు. దీనికి సహకరించిన పట్టణ ప్రజలను అభినందిస్తున్నానని, ఎవరూ నష్టపోవడానికి వీల్లేదని, జీవనోపాధి పొందడానికి అందరికీ సహకారం ఉంటుందన్నారు

# బడుగు బలహీన వర్గాలు ఏకంకావాల్సిన అవసరం ఉంది

**- చట్ట సభల్లో సబ్బండ వర్గాల బలం పెరగాల్సిన అవసరం ఉంది.**
**- అఖిల భారత ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్**




**అక్షరవిజేత, రంగారెడ్డి బ్యూరో:**
రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు ఏకం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అఖిల భారత ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ అన్నారు. సబ్బండ వర్గాలు అన్ని ఏకతాటిపైకి రాయాల్సిన సమయం ఆసన్నమైంది. అందులో ముదిరాజ్ లు ముందు ఉండాలని ఆయన సూచించారు.ఆదివారం నిజామాబాద్ జిల్లా అంబేద్కర్ భవన్ రాజీవ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ముదిరాజ్ ల సమావేశంలో ఆయన అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,,,చట్టసభల్లో సబ్బండ వర్గాల బలం పెరగాల్సిన అవసరం ఉందని అందులో ముదిరాజ్ ల ప్రాతినిధ్యం జనాభా దామాషా ప్రకారం ఉండాలన్నారు. బీసీ ల్లో అత్యధిక శాతం జనాభా ఉన్న ముదిరాజ్ లకు సరైన న్యాయం చేయడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యారని ఆయన మండి పడ్డారు. ముదిరాజ్ లను కేవలం ఓటు బ్యాంక్ గా మాత్రమే వాడుకుంటున్నారని అన్నారు.ఈ పద్ధతి మారాలని ఆయన ఆకాక్షించారు.ప్రతి గ్రామం నుండి 10మంది ముదిరాజ్ యువకులు నాతో పాటు ముందుకు వస్తే ముదిరాజ్ జాతిని మరింత బలోపేతం చేస్తాం అన్నారు.ఇక ఓటర్ ఐడి కార్డులో ప్రతి ఒక్క ముదిరాజ్ తమ తమ పేర్ల చివరన ముదిరాజ్ అని పెట్టుకోవాలని ఈ ఆప్షన్ ఉందని ఆయన తెలిపారు.ఇక ముదిరాజ్ లు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందకపోవడానికి కారణం సరైన విద్యా, ఉపాధి అవకాశాలు లేకపోవడమే అన్నారు.ప్రతి ఇంటి ఒక్కరూ ముందుకు వస్తే బీసీల రాజ్యాధికారం రావడం ఖాయం అన్నారు.చట్ట సభల్లో బీసీలకు సముచిత స్థానం కోసం చేసే పోరాటంలో ముదిరాజ్ లు ముందు ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులతో పాటు నిజామాబాద్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కరాటే రమేష్ ముదిరాజ్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ డా.జగదీష్ ప్రసాద్, మెదక్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పుట్టి రాజు ముదిరాజ్, రాష్ట్ర ముదిరాజ్ నాయకులు డా .వినోద్,ఇతర ముదిరాజ్ ప్రతినిధులు పాల్గొన్నారు...

# 2లక్షల రుణమాఫీతో రైతుల ముఖంలో ఆనందం

**- బిఆర్ఎస్ పార్టీ 10సంవత్సరాలు చేయలేని సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తుంది**
**- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే అభివృద్ధి**
**- కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మీనేపల్లి శివప్రసాద్**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**
గత ప్రభుత్వం లో జరగలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలలలోనే సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందని కాంగ్రెస్ పార్టీ నవభూపేట్ మండల ఉపాధ్యక్షులు శివప్రసాద్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వం పది సంవత్సరాలలో అభివృద్ధి చేయలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ పేదల సంక్షేమమే ధ్యేయంగా భావిస్తూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్లలో విద్యుత్ బిల్లు పూర్తిగా ఉచితంగా, 500 కే గ్యాస్ మరియు అత్యంత ముఖ్యమైనది రైతుల రుణమాఫీని చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు కూడా పేద ప్రజల సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం పాటుపడుతుందన్నారు. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల అభివృద్ధిలో దూసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. గతంలో ప్రభుత్వం రుణమాఫీ విషయంలో విడుదల వారీగా వేయడంతో ప్రభుత్వం నుంచి వచ్చిన విడతల వారి డబ్బు రైతులు యొక్క వడ్డీకి సరిపోయాయి కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో 2 లక్షల లోపు రుణమాఫీని చేయడం



అనేది ప్రజల పట్ల ప్రభుత్వానికి ఎంత అవినావభావ సంబంధం ఉందో అర్థమవుతుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదల సంక్షేమం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ఎప్పుడు కూడా ప్రభుత్వం కోరుకుంటుందన్నారు. గత ప్రభుత్వం చేయలేని వాటిని కూడా విద్యుత్ బిల్లు గ్యాస్ రుణమాఫీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదలగు వాటిని కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యపడిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు.

## రాకపోకులను నిలుపుదల చేయించి ఉన్న చిలకలూరిపేట తహసీల్దార్



**అక్షర విజేత చిలకలూరిపేట**
చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామమునకు వెళుటకు మరియు కొమిటినేనివారిపాలెం – గోవిందపురం గ్రామము నకు వెళ్ళు మధ్యలో కుప్పగంజి వాగు చప్టా ల మీద నుంచి నీరు ప్రవహిస్తు నందున గ్రామ వి.ఆర్.ఒలను, గ్రామ వీఆర్ఏ లను అప్రమత్తం చేసి వాగుకు ఇరువైపులా కంచె వేయించి రాకపోకలను నిలుపుదల చేయించియున్న చిలకలూరిపేట తహసీల్దార్..

## నేడు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

**రామసముద్రం సెప్టెంబర్ 01 అక్షర విజేత.**
మండల కేంద్రంలోని చెక్ పోస్ట్ ఆవరణంలో పేదల పెన్నిధి పేదల ఆశ జ్యోతి మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైసిపి సీనియర్ నాయకులు మాజీ కన్వీనర్ భాస్కర్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆయనకు ఉదయం 9 గంటలకు చిత్రపటానికి పూల మాలవేసి శ్రద్ధాంజలి ఘట్టెచ్చనన్నట్లు ఆయన తెలిపారు.కావున ఈ కార్యక్రమానికి వైసిపి నాయకులు, వైసిపి కార్యకర్తలు, వైసీపీ అభిమానులు, అందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. నాయకులు జీకే చంద్ర మాట్లాడుతూ చెంబకూర్ లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చి యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు



## పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**- మొక్కల నాటిన జనసైనికులు**
**- ముందస్తుగా కేక ని కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్న జనసైనికులు**



**రామసముద్రం సెప్టెంబర్1 అక్షర విజేత.**
మండలంలోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ మట్లవారిపల్లి జడ్పీ హైస్కూల్ లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జనసైనికుల ఆధ్వర్యంలో సత్సంగ్ ఫౌండేషన్ మరియు స్వాస్థ్య ఆసుపత్రి వారిచే ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు పలు రకాల ఆరోగ్య సమస్య లతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించారు.వ్యాదు లకు సంబందించిన డాక్టర్ లు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్లి బ్రేడ్డు,పాలు పంపిణీ చేశారు.పలు గ్రామాల్లో మొక్కలు నాటారు.శిబిరానికి మండలంలోని పలు గ్రామాల నుండి దాదాపు 200 మంది ప్రజలు చికిత్సలు చేయించుకున్నారు. అనంతరం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ప్రజలకు పంచిపెట్టారు. వారు మాట్లాడుతూ మా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరింత ప్రజలకు సేవ చేసి మరింత ఉన్నతమైన పదవులకు వెళ్లాలని కోరుకున్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన పేరు మీదగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమములో పాల్గొన్నా లోకేష్,కళ్యాణ చక్రవర్తి,బద్రీనాథ్, చంద్ర,రెడ్డిశేఖర్,వీరభద్ర, విశ్వనాథ్,నాగేంద్ర,బిజెపి నాయకులు చలపతి,నగేష్, బోసానికురపల్లి శిరీష్,గొల్లపల్లి సురేష్, ఐ టీడీపీ అశోక్ వైద్య బృందం ఆర్ ఎం ఓ ఉమేష్, కృష్ణతేజ,ఈశ్వరి,పవనకుమార్,అరుణ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ప్రముఖలకు ఆహ్వానం

**- ఎమ్మెల్యే మురళీమోహన్, ఈవో గురు ప్రసాద్**



**అక్షర విజేత, చిత్తూరు బ్యూరో**
సెప్టెంబర్ 7 నుంచి జరగనున్న కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో పలువు ప్రముఖులను ఆహ్వానించారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే మురళీమోహన్, ఈవో గురు ప్రసాద్ లు మాజీ మంత్రి గల్లా అరుణకుమారి, కుటుంబ సభ్యులను, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి లను ఆహ్వానించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలకి విచ్చేయాలని ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, పూతలపట్టు నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

**గల్లా అరుణకుమారి , కుటుంబ సభ్యులను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ,ఈవో**

**- జిల్లాలో విద్యాసంస్థలకు సెలవు : కలెక్టర్**




**అక్షర విజేత నర్సరావుపేట**
పల్నాడు జిల్లాలో సెప్టెంబర్ 2వ తేదీ సోమవారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ పి.అరుణ్ బాబు తెలిపారు. రేపు అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు, ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. అన్ని పాఠశాలలు అమలు చేయాలని ఆదేశించారు.

## సహాయక చర్యలను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించిన విజయవాడ నగర పోలీస్ కమిషనర్






**అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో**
ఎన్.టి.ఆర్.పోలీస్ కమీషనరేట్ పరిధిలో నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు వరద ఉధృతిని పర్యవేక్షిస్తూ ఎన్.డి.ఆర్.ఎఫ్. మరియు ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలు, ఫైర్ మరియు పోలీసు లా అండ్ ఆర్డర్ అధికారులు మరియు సిబ్బంది సహకారంతో లోతట్టు ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలు అందించే విధంగా మరియు నీట మునిగిన ప్రాంతాల నుండి ప్రజలను రక్షించి పునరావాసాలకు తరలించే సహాయక చర్యలను చేపట్టారు.ఈ క్రమంలో సింగ్ నగర్ పరిసర ప్రాంతాలైన సింగ్ నగర్, డబాకోట్లు సెంటర్ లలోని నీట మునిగిన ప్రాంతాల్లోకి స్వయంగా వెళ్లి క్షేత్రస్థాయిలో అధికారులకు సూచనలిస్తూ సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ క్రమంలో క్షత్తగాత్రులను తరలించే అంబులెన్స్ కు అడ్డంగా ఉన్న వాహనాలను స్వయంగా తొలగించారు.ఈ సందర్భంగా లోతట్టు ప్రాంత ప్రజలు మరియు కొండ ప్రాంతాల్లో నివసించేవారు,శిధిలావస్థకు చేరుకున్న వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న పురాతన ఇళ్లలో నివసించే వారి సైతం ముందస్తుగా చర్యలు తీసుకుని సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని పోలీస్ కమిషనర్ సూచించారు..

## తిరువూరులో ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు





**అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో**

తిరువూరు పరిధిలోని భారీ వర్షాలు కారణంగా ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ఎంఎల్ఏ కొలికపూడి శ్రీనివాసరావు ఆదివారం పరిశీలించారు. చింతలకాలనీలో యుద్ధప్రాతిపదికన జెసీబీ సహాయంతో నీరు పారుదలకు చర్యలు తీసుకున్నారు. లోతట్టు ప్రాంతాల కాలనీల్లోని కొన్ని కుటుంబాలను స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి తరలించారు.బాధితులకు రెండు, మూడు రోజులపాటు తాత్కాలిక పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి వారికి భోజనం అన్ని సౌకర్యాలను కల్పించామని ఎమ్మెల్యే అన్నారు.ఇలా మరలా పునరావృతం కాకుండా రాబోయే రోజుల్లో తిరువూరు పట్టణంలో పటిష్ట డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, అందరూ కలిసికట్టుగా పని చేద్దామని అన్నారు. ఆయన వెంట పలువురు టి.డి.పి నాయకులు పాల్గొన్నారు.

## ఆ మహిళలకు ఒక్కొక్కరికి రూ.1.62 లక్షల రుణం.. ఇలా దరఖాస్తు చేసుకోండి..!



**అక్షర విజేత, నంద్యాల ,**

గ్రామీణ మహిళల కోసం ఏపీ ప్రభుత్వం ఓ అద్భుతమైన పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ పథకం కింద ఒక్కో మహిళ ఏకంగా రూ.1.62 లక్షల వరకు రుణం పొందవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో పశు పోషణతో ఉపాధి పొందుతున్న మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడం కోసం సర్కారు పశు కిసాన్ క్రెడిట్ కార్డులను తీసుకొచ్చింది.ఈ పథకం ద్వారా మహిళా పాడి రైతులు లబ్ధి పొందవచ్చు. పథకంలో భాగంగా ఒక్కో పాడి రైతు రూ.1.62 లక్షల వరకు రుణం తీసుకోవచ్చు. నంద్యాల జిల్లావ్యాప్తంగా పదివేల కార్డులు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకొని అధికారులు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. అర్హులు ఎవరైనా ఇందుకోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రాంతీయ పశు వైద్య కార్యాలయానికి వెళ్లి అప్లై చేసుకోవాలి.అక్కడి నుంచి జిల్లా కార్యాలయానికి పంపించిన దరఖాస్తులను జిల్లా అధికారులు లీడ్ బ్యాంకు మేనేజర్‌కు పంపిస్తారు. వారు పరిశీలన చేశాక లోన్ సదుపాయం కల్పిస్తారు. ప్రతి మండలంలో దాదాపు 300 మంది మహిళా పాడి రైతులకు ఈ పథకంలో చేరడానికి అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ఈ స్కీమ్‌లో చేరి బెనెఫిట్‌ను పొందవచ్చు. ఈ పథకం కింద అర్హులైన రైతుల ఖాతాలకు బ్యాంక్ అధికారులు నగదు జమ చేస్తారు.రైతులు పశు పోషణకు కావలసిన వాటిని ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేస్తారు. క్రెడిట్ కార్డు ద్వారా పొందిన రుణాన్ని 40 రోజుల్లో తిరిగి జమచేస్తే ఏ వడ్డీ కూడా ఉండదు. అదే ఒకవేళ చెల్లించకపోతే ఏడు శాతం వడ్డీతో తర్వాత చెల్లించవచ్చు. అందులో ప్రభుత్వం మూడు శాతం రాయితీ ఇస్తుంది.

# వసంతరావు మృతికి కారణమైన వారిని శిక్షించాలి

- బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతూ పెద్ద ఎత్తున ఆందోళన
- బాధితుడి పక్షాన చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి భారీగా చేరుకొని నిరసన వ్యక్తం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకత్వం
- చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యాశాలను భారీగా మొహరించిన పోలీసు బలగాలు.
- బాధితుడికి న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ ప్రజా సంఘాల డిమాండ్



**అక్షర విజేత చిలకలూరిపేట**

పల్నాడు జిల్లా, చిలకలూరిపేట నియోజకవర్గం అమిన్ సాహెబ్ పాలెం గ్రామానికి చెందిన కారసాల వసంతరావు (35) అనే వ్యక్తి శనివారం ఉదయం చిలకలూరిపేట పట్టణంలోని ఈస్ట్ క్రిస్టియన్ పేట సెయింట్ చార్లెస్ హై స్కూలుకు దగ్గరలో ఉన్నటువంటి అర్బన్ హెల్త్ సెంటర్లో డేటా ఎంట్రీ ఆపరేటర్ గా పనిచేస్తూ అనుమానస్పదంగా మృతి చెందడం జరిగినది. వసంతరావుకు భార్య ఇద్దరు మగపిల్లల కలరు.వసంతరావును చంపివేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నట్టు మృతుడి తరపు బంధువులు ఆరోపిస్తున్నారు. గత కొంతకాలంగా అదే అర్బన్ హెల్త్ సెంటర్లో పనిచేస్తున్నటువంటి డాక్టరు మరియు స్టాఫ్ నర్స్ తనను వేధిస్తున్నారంట కుటుంబ సభ్యులకు తెలియజేయడం జరిగిందని అన్నారు. ఆదివారం వసంతరావు మృతి పట్ల ఎస్పక్షపాతంగా సమగ్ర విచారణ చేపట్టాలని, మృతుని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, కుటుంబ సభ్యులకు ప్రభుత్వం 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని, ఇద్దరు చిన్నపిల్లలకు చదువులను ప్రభుత్వం భరించాలని, బాధ్యులైన డాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ అతని డాక్టర్ పట్టాను రద్దు చేయాలని, ఎవరైతే స్టాఫ్ నర్స్ ఉన్నారో వెంటనే విధులు నుంచి తొలగించాలని కుటుంబ సభ్యులు, బంధువులు, ఎమ్మార్పీఎస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు భారీ ఎత్తున ఆందోళన చేపట్టారు. ఒకానొక సందర్భంలో మృతిని తరుపు బంధువులు చిలకలూరిపేట ప్రభుత్వ హాస్పిటల్ బయట ఉన్నటువంటి చీరాల రోడ్డుపై బైఠాయించి తమకు న్యాయం జరిగే వరకు ఆందోళన కొనసాగిస్తామని పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు స్పష్టమైన హామీలు ఇచ్చేంతవరకు నిరసన విరమించేది లేదని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళన చేయడం జరిగినది. మహిళలు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. పల్నాడు జిల్లా డిఎంహెచ్ఓ ఆందోళన వద్దకు చేరుకుని జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి మృతుని తరపు భార్యా పిల్లలు తల్లిదండ్రులు బంధువులకు హామీని ఇవ్వటం జరిగినది. ఈ సందర్భంగా ఆందోళనకారులు మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేకపోతే భవిష్యత్తులో మృతుని కుటుంబ సభ్యులతో కలిసి ప్రజా ఉద్యమాలు చేపడతామని అన్నారు. అనంతరం పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన డాక్టర్లు వచ్చి పోస్టుమార్టం నిర్వహించడం జరిగినది. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఆందోళన సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగుతూనే ఉన్నది. ఆందోళన నేపథ్యంలో చిలకలూరిపేట ప్రభుత్వ హాస్పిటల్ వద్ద పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. చిలకలూరిపేట అర్బన్ సీఐ రమేష్, చిలకలూరిపేట రూరల్ సీఐ సుబ్బ నాయుడు, చిలకలూరిపేట అర్బన్, ఎడ్లపాడు నాదెండ్ల మండలాల ఎస్ఐలు, నరసరావుపేట సిఐ హైమారావ్, ప్రత్యేక పోలీసు బలగాలు ఒక బస్సు మరియు డీసీఎం వ్యానుకు రావడం జరిగినది. వసంతరావు మృతికి కారణమైన డాక్టర్ మరియు స్టాప్ నర్సను అదుపులోకి తీసుకోవడం జరిగిందని చిలకలూరిపేట అర్బన్ సీఐ రమేష్ తెలిపారు

# వరద నష్టంపై కేంద్రం సాయం చేసి ఆదుకోవాలి : ప్రత్తిపాటి

- లింగారావుపాలెం, సొలసలో నీటమునిగిన పత్తి పంటను పరిశీలించిన ప్రత్తిపాటి
- కొండవీడు ఘాట్‌రోడ్డులో విరిగిపడిన కొండచరియలను పరిశీలించిన ప్రత్తిపాటి





**అక్షర విజేత సొలస లింగ రావు పాలెం కొండవీడు**

ఎడతెరిపి లేని వానలు సృష్టించిన బీభత్సం నుంచి కోలుకోవడానికి కేంద్రప్రభుత్వం కూడా సాయం చేసి ఆదుకోవాలన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలక లూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవడంతో పాటు రోడ్లు, కాల్వలు, డ్రైనేజీల మరమ్మతులకు కూడా కేంద్రం నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేస్తున్నా మన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో చిలకలూరిపేట నియోజకవర్గం యడ్లపాడు మండలం కొండవీడు ఘాట్‌రోడ్డులో కొండచరియలు విరిగిపడ్డాయి. ఘాట్‌రోడ్డు మూలమలుపుల వద్ద పలుచోట్ల పెద్ద బండరాళ్లు జారిపడ్డాయి. విరిగిపడిన ఆ కొండచరియలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పరిశీలించారు. సాధ్యమైనంత త్వరలో ఆర్‌అండ్‌బీ అధికారులు కొండచరియలను తొలగిస్తారని తెలిపారు. ఆ తర్వాతే పర్యాటకుల రాకపోకలకు అనుమతిస్తారన్నారు. అంతకు ముందు యడ్లపాడు మండలం లింగారావుపాలెం, సొలసలో నీటమునిగిన పంట పొలాలనూ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంటనష్టం వివరాలు తెలుసుకున్నారు. నీరు బయటకు వెళ్లడం లేదని, గత ప్రభుత్వంలో కనీసం పట్టించుకోక డ్రైన్లు, సాగర్ కాల్వలన్ని కంపతో నిండిపోయాయి అని ఈ సందర్భంగా రైతులు వాపోయారు. దానిపై స్పందించిన ఎమ్మెల్యే వాళ్లే గనక పనులు చేసి ఉంటే ఈరోజు రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమయ్యేది కాదన్నారు. విజయవాడ, గుంటూరు లాంటి నగరాలూ, బస్టాండ్ కూడా మునిగిపోయిందని, అందుకు గత పాలకులు డ్రైనేజీ వ్యవస్థ పట్ల నిర్లక్ష్యం వహించడమే కారణమని మండిపడ్డారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో కొన్ని పంట పొలాలు మునిగిపోయాయని, యడ్లపాడు మండలంలో పత్తి, పుట్టకోటలో దొండ, అరటి తోటలు నేలకొరిగాయన్నారు. పంట నష్టపరిహారం చెల్లిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారని, వెంటనే రోడ్లకు మరమ్మతులు కూడా చేస్తామని చెప్పారన్నారు. లింగారావుపాలెం-సొలస మధ్య రహదారి పూర్తిగా దెబ్బతిందన్నారు. ఈ 3-4 రోజుల వర్షాలకు రోడ్లు అధ్వాన స్థితికి చేరాయన్నారు. ఈ వర్షాల కారణంగా రాష్ట్రానికి పెద్దఎత్తున నష్టం జరిగిందని, దీనికి కేంద్ర ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున సాయం అందించాలని కోరారు. కొండవీడు కోటకు సంబంధించి త్వరలోనే ఉత్సవాలు నిర్వహిస్తామన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఈ కోటకు పూర్వ వైభవం తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా సాయం కోరతామన్నారు. స్థానిక ఎంపీ లావు, కేంద్రమంత్రి పెమ్మసాని ద్వారా కొన్ని ప్రతిపాదనలు తయారుచేయించి కేంద్ర సాయం కోసం ప్రయత్నం చేస్తామన్నారు. గతంలో చౌడవరం వద్ద జాతీయ రహదారి నుంచి కొండవీడు కోటకు నేరుగా కనెక్టివిటీ ఇవ్వాలని చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆలోచన చేశారని, తిరిగి మళ్లీ ఆ ప్రపోజల్స్‌ను పెడతామన్నారు. జాతీయరహదారికి, కొండవీడు కోటకు రహదారి ఏర్పాటు చేస్తే గుంటూరు, అమరావతి, విజయవాడకు ఇది సెంటర్ ప్రాంతం అవుతుందన్నారు. 2014-19లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏమైతే యాక్షన్ ప్లాన్‌లు తయారు చేశారో వాటన్నింటినీ ఈ ప్రభుత్వంలో తిరిగి ప్రారంభిస్తామన్నారు. ప్రస్తుతం కొండవీడు కోటను చూస్తే చాలా బాధవేస్తుందని, కనీసం దీపాలు కూడా వెలగకుండా చేశారని మండిపడ్డారు. గత పాలకుల వైఫల్యం వల్లే ఈ దుస్థితి నెలకొందని, చంద్రబాబు వచ్చినప్పుడు వేసిన శిలాఫలకాన్ని మాత్రం ధ్వంసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్యాటకులకు అసౌకర్యం కలిగే పరిస్థితులు కొండవీడు కోటపై కనిపిస్తున్నాయన్నారు. ఇకనైనా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి పూర్తిస్థాయిలో దీనిపై దృష్టి కేంద్రీకరించి అభివృద్ధి చేస్తామన్నారు. యడ్లపాడు మండలానికి ఇదొక మంచి ప్రాజెక్టు అవుతుందన్నారు.